## అక్షర గళం దిన పత్రికకు విలేకరులు కావలెను

అక్షర గళాన్ని బలంగా వినిపిస్తూ..ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అక్షర గళం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వికారాబాద్ జిల్లాలు, మరియు నియోజకవర్గాలు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు.

9908293393





తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

మంగళవారం, మే 21, 2024

హైదరాబాద్ రంగారెడ్డి - మేడ్చల్

పేజీలు 4


అధికారుల సమన్వయ లోపంతో

## చెరువులు, కుంటలు కబ్జా

శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి



**శేరిలింగంపల్లి, మే 20, (అక్షర గళం) :** ఇరిగేషన్ , రెవెన్యూ , జిహెచ్ఎంసి అధికారుల సమన్వయ లోపంతో చెరువులు, కుంటలు అక్రమార్కులు చరబట్టి కుంటలను కబ్జా చేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఆరోపించారు. హాఫీజ్ పేట డివిజన్ పరిధిలోని బచ్చుకుంట ఎఫ్టీఎల్ లో అనుమతులతో కూడిన అక్రమ కట్టడం అని, గతంలో ప్రజల ఫిర్యాదు మేరకు జీహెచ్ఎంసీ అధికారులు పిల్లర్స్ ను కూలగొట్టారన్నారు. గతంలో హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని బచ్చుకుంట పూర్తిగా ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నటువంటి స్థలానికి జీహెచ్ఎంసీ సర్కిల్ 21 ఎసీపీ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు. గతంలో ప్రజల ఫిర్యాదుల మేరకు అనుమతులు క్యాన్సల్ చేస్తున్నామని చెప్పి ఇట్టి అక్రమ కట్టడాన్ని పిల్లర్స్ స్టేజీలో కుల గొట్టారన్నారు. ఇట్టి అక్రమ కట్టడంపై ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా కానీ ఇరిగేషన్ శాఖ ఎఈ , డీఈ , ఈఈ పట్టించుకోవడం లేదన్నారు. రెవెన్యూ అధికారులైతే ఇక్కడ తొంగి చూడడం లేదని , చెరువులు కుంటలు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ప్రజాధనం వృధా చేస్తూ ప్రభుత్వ భూములు ప్రైవేటుపరం అవుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్రమ కట్టడంపై లోతుగా పరిశీలించి దీనికి కారణమైనటువంటి అధికారుల పైన కూడా చర్య తీసుకుని అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని జోనల్ కమిషనర్ ని , జిల్లా కలెక్టర్ ని కోరారు. రాబోవు తరాలకు కొద్దిగా అయినా చెరువులు కుంటలు ఉంటే బాగుంటుంది కానీ అధికారుల పుణ్యమా అని ఇప్పుడే ప్రతి చెరువు కుంట మాయమైతుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.



## జోరు వాన

### నీట మునిగిన రహదారులు

ఆదర్శనగర్ కాలనీలో ఇళ్లల్లోకి చేరిన నీరు

### ఆమనగల్లు మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం

**ఆమనగల్లు, మే 20 (అక్షర గళం)**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన జోరు వాన కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో చివరలో మిగిలిన ధాన్యం కొంతమేరకు తడిసిపోగా.. రైతులు అప్పటికే టార్పలిన్ కవర్లు కప్పి ఉంచారు. పట్టణంలో కురిసిన వర్షంతో జాతీయ రహదారిపై రహదారులు నీట మునిగాయి. ఆదర్శనగర్ కాలనీలో కురిసిన వర్షానికి నీరు వెళ్లే దారి లేక వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరాయి. విద్యానగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న

(మిగతా 2వ పేజీలో)

### సమయపాలన పాటించని వ్యవసాయశాఖ అధికారులు.. అన్నదాతల ఆందోళన!

రైతులకు అందుబాటులో ఉండాలి సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా



4



కాలనీలో నెలకొన్న

### డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా

:: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

3

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

**కడ్తాల్, మే 20 ( అక్షర గళం ) :** కల్వకుర్తి నియోజకవర్గం లో గత మూడు సంవత్సరాలుగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొన సాగుతున్న సేవలు ఎంతోమంది బీదవారికి ఉపయోగపడుతున్నాయని ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా కొనియాడారు. సోమవారం కడ్తాల్ గ్రామంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పల వెంకటేష్ గుప్తా, మహబూబ్ నగర్, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య లతో కలిసి సందర్శించారు. అక్కడే భోజనం చేసిన ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే వారికోసం తానున్నాననే భరోసానిస్తూ ప్రతిరోజు మధ్యాహ్నం వేళలో వందలాదిమందికి అన్నదానం చేస్తున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను ఆయన అభినందించారు. సేవయే పరమార్థంగా భావించి తన సంపాదనలో కొంత భాగం పేదలకు నేనున్నానని భరోసానిస్తూ ఆపదలో



ఆదుకుంటున్నారన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి మానవుడు తాను తన కుటుంబం బాగుండాలని చూస్తారే తప్ప... సమాజం గురించి ఆలోచన చేయరన్నారు. అలాంటిది జెడ్పిటిసి దశరథ్ నాయక్ మంచి ఆలోచనతో తాను సంపాదించిన దాంట్లో కొంత భాగం పేదవారికి ఖర్చు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ట్రస్టు ద్వారా ఇవే కాకుండా అనేక సేవలు చేస్తున్న దశరథ్ నాయక్ సేవలను నిరుపేదలు ఉపయోగించుకొని బాగుపడాలని కోరారు. ఆయన వెంట పిఏసిఎస్ డైరెక్టర్ శేఖర్, మాడుగుల డైరెక్టర్ రాజ వర్ధన్ రెడ్డి, శ్రీను, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్‌ను కలిసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

**శేరిలింగంపల్లి, మే 20, (అక్షర గళం) :** పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన సందర్భంగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , మహిళా నాయకురాళ్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, నాగేష్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, డి.గోపాల్, ఎం.లింగరావు, భీమ్ రావు, వై.శ్రీనివాస్, డి.సుధాకర్, ప్రభాకర్, రాజ్యలక్ష్మి, అరుణ, సౌందర్య, స్వరూప, కృష్ణవేణి, అనురాధ, నిర్మలమ్మ, శ్యామల, రాజేశ్వరి, నాగలక్ష్మి, పర్వీన్, యస్మిన్, మహముదా, నికత్ ఫాతిమా, నూర్జహాన్, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జిగా కసిరెడ్డి భాస్కరరెడ్డి

**పాలకుర్తి , మే 20, (అక్షర గళం) :** వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పాలకుర్తి శాసనసభ ఇంచార్జిగా బిజెపి శేరిలింగంపల్లి నాయకుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డిని రాష్ట్ర పార్టీ నియమించింది. ఈ నెల 27న ఈ ఎన్నిక జరుగనుంది. గతంలో వరంగల్ ఉప ఎన్నిక, మహబూబ్ నగర్ ఉప ఎన్నిక, రాజరాజేశ్వరీనగర్-బెంగళూరు, నారాయణపేట, వికారాబాద్ ఎన్నికల్లో కూడా పని చేసిన కసిరెడ్డి భాస్కరరెడ్డిని తిరిగి ఎం.ఎల్.సీ. ఎన్నికలో ఇంచార్జిగా నియమించడాన్ని బిజెపి శ్రేణులు స్వాగతించారు.

# జోరు వాన



మారుతి షోరూం వద్ద కూలిన స్తంభాలు

మారుతి షోరూం ప్రహరీ గోడ కూలి రెండు స్తంభాలు విరిగిపోయాయి. దీనితో వాహనదారులకు, పాదచారులకు రాకపోకలకు ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ సరఫరా పలు కాలనీలలో నిలిచిపోయింది. పట్టణంలోని అంగడి బజార్ వద్ద పలు ప్రైవేట్



విద్యానగర్ కాలనీలో కూలిన స్తంభాన్ని పరిశీలిస్తున్న ఏఈ సీతారాం

సంస్థలకు చెందిన ఇంటర్నెట్, డిష్ సంబంధించిన వైర్లు కరెంటు స్తంభాలకు ఎటువంటి అనుమతులు లేకుండా కట్టుకోవడంతో వాటిని సోమవారం విద్యుత్ అధికారులు సిబ్బందితో తొలగించారు. తొలగించిన వైర్లు రోడ్డుపైన వదిలి వేయడంతో ఆ మార్గం గుండా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## విద్యుత్ సరఫరా నిలిపివేత సమయంలో మార్పులు

### ఐదు సబ్ స్టేషన్ల పరిధిలో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కల్వకుర్తి,మే 20(అక్షరగళం):** కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని 5 విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో రేపు ఉదయం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కల్వకుర్తి ఏ డి ఈ చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాస్ తెలిపారు. కల్వకుర్తి ఓల్డ్ సబ్ స్టేషన్ పరిధిలో రెండు ఫీడర్ల లో విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని, అదేవిధంగా రాచూరు, తర్నికల్, పోల్మంపల్లి, బొల్లంపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. విద్యుత్తు లైన్ల లో మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సంస్థ సిబ్బందికి సహకరించాలని కోరారు. కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్, శివాజీ చౌక్, ప్రభుత్వ ఆసుపత్రి, మహబూబ్ నగర్ చౌరస్తా, మార్చాల రూట్లలో సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.



విత్తనాలను పరిశీలిస్తున్న ఏఓ అరుణకుమారి

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

**ఆమనగల్లు, మే 20 (అక్షర గళం) :** పెస్టి సైడ్స్, విత్తన విక్రయదారులు నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు విక్రయిస్తే దుకాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఏవో అరుణకుమారి హెచ్చరించారు. సోమవారం ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి క్రాస్ రోడ్ దగ్గర ఉన్న రైతు మిత్ర అగ్ర ఏజెన్సీస్ మరియు శ్రీ రామాంజనేయ ట్రేడర్స్ లో విత్తనాలు మరియు ఎరువుల నిలువలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో అరుణ కుమారి మాట్లాడుతూ.. విత్తనాలు విక్రయించినప్పుడు రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. స్టాక్ వివరాలతో పాటు ధరల వివరాలను ప్రతిరోజు బోర్డుపై నమోదు చేయాలని సూచించారు. నిర్ణయించిన కన్నా అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు అశోక్, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ఎక్వాయిపల్లి లో దగ్దమైన గడ్డివాము

## గడ్డివాము దగ్ధం

**కడ్తాల్, మే 20 ( అక్షర గళం ) :** మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన రైతు ఈర్లపల్లి లాలయ్యకు చెందిన గడ్డివాము సోమవారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని దగ్ధమైంది. సుమారు 40వేల రూపాయలు విలువ గల గడ్డి దగ్ధం కావడంతో రైతు భోరున విలపిస్తున్నాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## బిజేపి, బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు



మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్

**ఆమనగల్లు, మే 20 (అక్షర గళం) :** పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన హామీలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ప్రజలంతా కాంగ్రెస్ పాలనపై సంతోషంగా ఉన్నారన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని, సర్వేలు కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.



## డివైడర్ ఢీకొని కారు బోల్తా

**ఆమనగల్లు, మే 20 (అక్షర గళం) :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున డివైడర్ను ఢీకొట్టి కారు బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన కారులో ఐదుగురు వ్యక్తులు ప్రయాణిస్తుండగా, మార్గమధ్యలో ఆమనగల్లులోని బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ను అతివేగంతో ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడ ఉన్న గ్రిల్లింగులు, హైమాక్స్ లైటు స్తంబం విరిగింది. ఈ సంఘటనలో జాతీయ రహదారిపై ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.



## నేడు విద్యుత్‌కు అంతరాయం

**కడ్తాల్ , మే 20 (అక్షర గళం) :** కడ్తాల్ పట్టణంతో పాటు అన్మాస్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 1గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవి మరియు 11కేవి లైన్ లో చెట్లు తొలగించే కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# కాలనీలో నెలకొన్న డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, మే 20, ( అక్షర గళం) :** కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వల్లా ప్రైడ్స్ అపార్ట్మెంట్స్, భాస్కర ప్యాలస్, శ్రీదేవి రెసిడెన్సీ ,దీక్షా రెసిడెన్సీ ,బాబు రెసిడెన్సీ, శ్రీ కృష్ణ నివాస్ అపార్ట్మెంట్ వాసులు పలు సమస్యలు , చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని, వరద నీరు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ ని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వర్షం నీరు నిల్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో యూజీడి పైప్ లైన్ సామర్థ్యం చిన్నదిగా ఉండటంతో తరచు డ్రైనేజి పొంగడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. శాశ్వత పరిష్కారంగా త్వరలోనే యూజీడి పైప్ లైన్ పరిమాణం పెద్ద సైజ్ లో వేసి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వరమే చేపట్టేలా ప్రణాళికలు చేపట్టాలని, డ్రైనేజి పునరుద్దరణ పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణ రెడ్డి (ఫైల్ ఫోటో)

**ఆమనగల్లు, మే 20 (అక్షర గళం) :** కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. సోమవారం సమావేశంలో నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు ఆందోళన చెందరాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసానిచ్చారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యత లోపం పేరుతో రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని అన్నారు. తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కటింగులు చేయరాదని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ద ప్రాతిపదికన తరలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# సబ్సిడీపై ఎరువులు



**కడ్తాల్, మే 20 ( అక్షర గళం ) :** కడ్తాల్ మండల కేంద్రంలోని అగ్రి రైతు సేవా కేం ద్రంలో పచ్చిరొట్ట ఎరువులు సబ్సిడీపై అందుబా టులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారి శ్రీలత సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని అగ్రి రైతు సేవా కేంద్రంలో సబ్సిడీపై పచ్చిరొట్టఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. పచ్చిరొట్ట ఎరువుతో భూసారం పెంపొందుతుందని, పంట దిగుబడిలో పచ్చిరొట్ట ప్రధాన భూమిక పోషిస్తుం దని సూచించారు. వర్షాకాలంలో రైతుల కోసం 60% సబ్సిడీతో జనుము విత్తనాలు అందుబా టులో ఉన్నాయని తెలిపారు. జనుము విత్తనాలు ఎకరాకు 12 కేజీల నుంచి 15 కేజీల విత్తనాలను పొలంలో ఒత్తుగా చల్లుకుని, 30 నుంచి 45 రోజుల మధ్య పూత దశలో ఉన్నప్పుడు దుక్కిని కలియదు న్నడం ద్వారా 10 నుంచి 12 టన్నుల పచ్చిరొట్ట లభ్యమవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యసాయశాఖ అధికారులు, అగ్రిసేవా కేంద్రం సిబ్బంది, రైతులు ఉన్నారు.

# అక్రమాస్తుల కేసులో.. బెయిల్‌పై ముగిసిన వాదనలు

హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణకు చెందిన ముగ్గురు బినామీలు గోదవర్తి సత్యనారాయణమూర్తి అలియాస్ జీఎస్ఎన్ మూర్తి, పెంట భరత్‌కుమార్, పెంట భరణీకుమార్‌ల తరఫున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సోమవారం ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. గత నెల 23న ఏసీబీ కోర్టు వారికి రిమాండ్ విధించింది. 27 రోజులుగా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారని, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని నిందితుల తరఫున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. బెయిల్ మంజూరు చేయరాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ముగ్గురిపై అధికంగా ఆస్తులను కొనుగోలు చేసినట్టు ఆధారాలు, పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. బెయిల్‌పై విడుదలైతే సాక్షులను, సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్నదన్నారు. ఆ ముగ్గురు నిందితులు రిమాండ్ ఖైదీలుగా చంచల్‌గూడ కారాగారంలో కొనసాగుతున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా శివబాలకృష్ణ అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు బినామీ పేర్లపై ఆస్తులను రిజిస్టర్ చేశారంటూ కౌంటర్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా ముగ్గురు బినామీలుగా నమోదైన నిందితులపై ఎన్నో భూములను కొనుగోలు చేసినట్టు అధికారులు ఆధారాలను సేకరించారు. అక్రమాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను రిమాండ్ కేసు డైరీలో వివరించినట్టు పీపీ కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల తరఫున వాదనలు విన్న కోర్టు మంగళవారానికి తీర్పును రిజర్వు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# సమయపాలన పాటించని వ్యవసాయశాఖ అధికారులు.. అన్నదాతల ఆందోళన!

## రైతులకు అందుబాటులో ఉండాలి
## సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా



అధికారులు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

**కద్తాల్, మే 20 ( అక్షర గళం ) :** వ్యవసాయశాఖ అధికారులు సమయపాలన పాటించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా అన్నారు . సోమవారం మండల కేంద్రంలో పలువురు రైతులు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ ను కలిసి వ్యవసాయశాఖ అధికారుల సమయపాలన పాటిం చడంలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. వివిధ పనుల నిమిత్తం వ్యవ సాయశాఖ కార్యాలయానికి వెళ్లగా అధికారులు సమయానికి రావడం లేదని దీంతో వెనుతిరిగి రావాల్సి వస్తోందని తెలిపారు. ప్రస్తుత యాసం గిలో పండించిన వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరతో పాటు, ప్రతి గింజను కొంటామని అధికారులు చెబుతున్నా..


రైతులు కార్యాలయంలోకి వెళ్లిన అధికారుల కాళీ కుర్చీ దర్శనం

క్షేత్రస్థాయిలో అధికారులు సమయ పాలన పాటించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. యాసంగి సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి గింజను కొంటామని అధికారులు చెబుతున్నా ఇక్కడ అమలు జరగడం లేదని వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలిస్తే, మండల వ్యవసాయ శాఖ అధికారుల నుంచి టోకెన్ రాయించుకుని తీసుకురావాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది సూచిస్తున్నారని, తీరా వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్తే వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్తే అధికారులు అందుబాటులో ఉండటం లేదన్నారు. సింగిల్విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా స్పందించి..రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా వ్యవసాయశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.

# సిటీలో చుడీదార్ గ్యాంగ్ హల్‌చల్

## మహిళల వేషధారణలో దొంగతనాలు.. మహిళలా..? పురుషులా..? పోలీసుల ఆరా
## సిటీలో సర్వత్రా చర్చనీయాంశంగా ఎస్ఆర్‌నగర్ చోరీ ఘటన



హైదరాబాద్‌లో గతంలో చెడ్డీ గ్యాంగ్ హాల్‌చల్ చేసింది. నేడు చుడీదార్‌తో కూడిన బుర్కా గ్యాంగ్ హాల్‌చల్ చేస్తోంది.. ఆడవారి వేషంలో అపార్టుమెంట్లలోకి చొరబడి.. తాళం వేసి ఉన్న ఇండ్లను లూటీ చేస్తున్నారు. ఈ కొత్త తరహా నేరం హైదరాబాద్‌లోని ఎస్ఆర్‌నగర్ ఠాణా పరిధిలో ఉన్న జెక్‌కాలనీలో ఆదివారం జరిగిన విషయం తెలిసిందే. జెక్ కాలనీలోని ఆకృతి ఆక్రేడ్‌లో ఉన్న 502 ఫ్లాట్‌కు తాళం వేసి ఉండటంతో.. తాళాలు పగలగొట్టిన చుడీదార్ గ్యాంగ్ ఆ ఇంట్లో నుంచి నగదు, నగలు అపహరించుకుపోయింది. నగరంలో తిరిగి రోజు రోజుకూ దొంగతనాలు, స్నాచింగ్‌లు పెరిగిపోతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో స్నాచింగ్, దొంగతనాలను పూర్తిస్థాయిలో కట్టడిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నేరాల కట్టడికి చర్యలు తీసుకోవడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల దొంగతనాలు, స్నాచింగ్‌లు పెరగడమే ఇందుకు నిదర్శనం.ఎస్ఆర్‌నగర్‌లోని అపార్టుమెంటులో చుడీదార్ ధరించి ఒకరు బుర్కా, మరొకరు ముఖానికి స్కార్ఫ్ కట్టుకొని చొరబడ్డారు. దొంగలు అపార్టుమెంటులో తిరిగిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. అయితే, మగవాళ్లే ఆడవారి దుస్తులు వేసుకొని వచ్చి ఉంటారా..? ఆడవాళ్లే వచ్చారా..? అనే అంశంపై పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్నారు. మగవాళ్లే ఆడవాళ్ల దుస్తుల్లో వచ్చి దొంగతనాలు చేసేందుకు ఎక్కువ అవకాశం ఉన్నదని ఎస్ఆర్‌నగర్ పోలీసులు చెబుతున్నారు. ఎస్ఆర్‌నగర్‌లో చుడీదార్ గ్యాంగ్ చోరీకి పాల్పడిన ఘటనను ఇప్పుడు నగర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆడవాళ్ల వేషధారణతో దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. మహిళల దుస్తులు ధరించడం వల్ల దొంగతనం చేయడం ఈజీ అవుతుందని, అపార్టుమెంటులోకి కూడా ఈజీగా ప్రవేశించేందుకు అవకాశం ఉంటుందని, ఎవరికీ అనుమానం రాకుండా కొత్త తరహాలో దొంగతనాలు చేస్తున్నారని, ఈ గ్యాంగును గుర్తించి పట్టుకునేందుకు నిఘా పెట్టామని పోలీసులు చెబుతున్నారు.

# మల్లురవి గెలవడం ఖాయం

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్



**కద్తాల్, మే 20 (అక్షరగళం) :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కద్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలు అమలవుతాయని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అయన ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అన్నారు. రాష్టంలో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రవేశ పెట్టారని కల్యాణ లక్ష్మీ పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో మల్లురవి భారీ మెజార్టీతో గెలుస్తారని మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు.



## ప్రత్యేక మార్చురీ ఏర్పాటు చేయాలి

బన్సీలాల్‌పేట, మే 20: గుర్తు తెలియని మృతదేహాలను తీసుకొచ్చి మార్చురీలో పెట్టడంతో వచ్చే దుర్వాసనతో చుట్టుపక్కల నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కారానికి నగర శివారు ప్రాంతంలో ప్రత్యేకంగా మార్చురీలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. గాంధీ దవాఖాన మార్చురీలో నుంచి వస్తున్న కుళ్లిపోయిన మృతదేహాల దుర్వాసన భరించలేకపోతున్నామని పద్మారావు నగర్‌లోని అభినవనగర్ కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో సోమ వారం ఆయన 'గాంధీ' సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావును కలిశారు. సమస్యపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజారావు మాట్లాడుతూ.. పోలీసులు గుర్తు తెలియని మృతదేహాలను తీసుకువచ్చి, మార్చురీలో భద్రపరుస్తారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాటిని మూడు రోజుల పాటు మార్చురీలోనే భద్రపరచాల్సి ఉంటుందన్నారు. అప్పటికే అవి కుళ్లిపోయిన స్థితిలో ఉంటాయని, వాటి నుంచి దుర్వాసన వస్తుందన్నారు. కుళ్లిన మృతదేహాలను ఇక్కడ పెట్టవద్దని పలుమార్లు తాము ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. గాంధీ దవాఖానలోని మార్చురీకి ప్రతిరోజు 15 నుంచి 20 మెడికో లీగల్ కేసులకు సంబంధించిన మృతదేహాలు వస్తుంటాయన్నారు. అదేరోజు లేదా మరుసటి రోజు వాటిని ఫోరెన్సిక్ విభాగం ప్రొఫెసర్లు పోస్ట్‌మార్టమ్ నిర్వహించి, అంత్యక్రియల కోసం మృతుల బంధువులకు అప్పగిస్తారని తెలిపారు. అనంతరం శశిధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న మూడు పోలీసు కమిషనరేట్ల పరిధిలో మూడు చోట్ల మార్చురీలను ఏర్పాటు చేసి, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తాను సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలతో కలిసి పోరాడుతామని తెలిపారు. బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ, చంద్రపాల్‌రెడ్డి, రాజీవ్ దేశ్‌పాండే, హరినాథ్‌నాయి, శివలింగం, ఈశ్వర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.